షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 217 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 19 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 217 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE June 19, 2024 PAGES : 8 PRICE : 3/-


## ఎపి ఎలాన్ మస్క్‌లాగా జగన్ తీరు

ఎన్నికల ప్రక్రియపై అక్కసుతో వ్యాఖ్యలు

ఇవిఎంలను తప్పుపట్టడం దారుణం

మండిపడ్డ టిడిపి నేతలు సోమిరెడ్డి, బుద్దా

అమరావతి,జూన్18(షణ్ముఖవెలుగు): ఎపి ఎలాన్ మస్క్‌లాగా జగన్ తయారయ్యారని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రక్రియపై చేస్తున్న వ్యాఖ్యలు ఆయనలో ఇంకా మార్పు లేదనడానికి సంకేతమన్నారు. ఎన్నికల పక్రియపై వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పందించారు. ప్రజాస్వామ్య

మిగతా 2లో..



## ఏ తప్పు జరిగినా చర్యలు తీసుకోవాలి

విద్యార్థుల ఆందోళనలపై స్పందించాలి

తప్పు జరిగితే చర్యలకు వెనకాడరాదు

జాతీయ పరీక్ష మండలిపై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ,జూన్18(షణ్ముఖవెలుగు): వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరిగాయంటూ వస్తోన్న వార్తలతో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో వీటిని నిర్వహిస్తోన్న జాతీయ పరీక్ష మండలిపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా.. దాన్ని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహిస్తున్న సంస్థగా..

మిగతా 2లో..

## నీట్ ఆందోళనలపై ప్రధాని మౌనం

మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి రాహుల్

న్యూఢిల్లీ,జూన్18(షణ్ముఖవెలుగు): దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందుకు స్పందించట్లేదని కాంగ్రెస్ ఎంపి రాహుల్ ప్రశ్నించారు. నీట్ పరీక్ష విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మంగళవారం విమర్శలు గుప్పించారు. పరీక్ష పేపర్ లీక్ (లకు వ్యతిరేకంగా బలమైన



మిగతా 2లో..



# దారిపొడవునా పూలాభిషేకం

## పవన్‌కు అమరావతి రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం

- సచివాలయంలో డిప్యూటి సిఎం సందడి
- పవన్ కళ్యాణ్‌ను సాదరంగా ఆహ్వానించిన సిఎం చంద్రబాబు
- ఏకాంతంగా పలు అంశాలపై చర్చ
- తన కార్యాలయ సిబ్బందితో పరిచయం
- క్యాంప్ కార్యాలయం పరిశీలించిన పికె

అమరావతి,జూన్18(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీకి సచివాలయం వేదిక అయ్యింది. బుధవారం నాడు డిప్యూటీ సీఎంగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఇవాళ సెక్రటేరియట్‌కు వెళ్లి చాంబర్‌ను చూడటం, సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పవన్ పరిచయం చేసుకున్నారు. సుమారు గంటన్నరపాటు సెక్రటేరియట్‌లో గడిపిన సేనాని.. రెండో బ్లాక్‌లో ఉన్న తన చాంబర్‌ను నిశితంగా పరిశీలించారు. అనంతరం మొదటి బ్లాక్‌కు వెళ్లిన పవన్.. సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎంకు సాదర స్వాగతం పలికిన సీఎం, ఆలింగనం చేసుకున్నారు. అనంతరం పేషీలో

మిగతా 2లో..



## జగనన్న పథకాల పేర్లు మార్పు

మంత్రి డోలా వీరాంజనేయులు స్వామి ఆదేశాలు

అమరావతి,జూన్18(షణ్ముఖవెలుగు): 2019 ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అప్పటి వరకూ ఉన్న సంక్షేమ పథకాల పేర్లన్నీ మార్చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పథకాలన్నింటికీ జగనన్న, వైఎస్సార్

మిగతా 2లో..

## చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి ఇక అన్నీ మంచిరోజులే

- ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడుకుంటున్నారు
- కౌరవ సభ స్థానంలో కొలువుదీరనున్న గౌరవ సభ..
- ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చుతుంది
- సంచలన ట్వీట్ చేసిన నారా భువనేశ్వరి

అమరావతి,జూన్18(షణ్ముఖవెలుగు): ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సోషల్ మీడియా(ఎక్స్)లో సంచలన ట్వీట్ చేశారు. అందులో ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కౌరవ సభ స్థానంలో కొలువుదీరనున్న గౌరవ సభ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడుతూ.. తమ అభిప్రాయాలను చెప్పగలుగుతున్నారని

మిగతా 2లో..



## హ్యాట్రిక్ విజయంతో మరోమారు ప్రధానిని చేశారు

- మీ ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తా
- గంగామాత దత్తతతీసుకోవడంతో మీలో ఒకడినయ్యా
- వారణాసిలో పర్యటించిన ప్రధాని మోడీ
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల
- 20వేల కోట్లు విడుదలచేసిన ప్రధాని మోడీ

వారణాసి,జూన్18(షణ్ముఖవెలుగు): గంగా మాత తనను దత్తత తీసుకుందని, అందుకే తాను వారణాసివాసుల్లో ఒకరినయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవడమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు.

మిగతా 2లో..

## 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు

తొలిరోజు శాసనసభ్యుల ప్రమాణం

22న స్పీకర్ ఎంపిక ఉండే ఛాన్స్

అమరావతి,జూన్18(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశాలు ఈనెల 21, 22 తేదీల్లో జరుగనున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ నెల 24 నుంచి జరుగుతాయని ప్రకటించి నప్పటికీని సమావేశాల తేదీని ముందుకు జరిపారు. సమావేశాల మొదటి రోజు కొత్తగా ఎన్నికైన 175 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం, మరుసటి రోజు శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగనుందని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రెండోసారి పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన అనంతరం 2014లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి పోటీ చేసి మొదటి సారి అధికారంలో రాగా 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఒంటిరిగా పోటీచేసి ఓడిపోయింది. వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం 175కు 151 స్థానాలు కైవసం చేసుకుని రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టింది. టీడీపీ 23 స్థానాలతో, జనసేన ఒక స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి రెండో సారి పోటీ చేసి అనూహ్య ఫలితాలను సాధించింది. 164 స్థానాల్లో కూటమి గెలుపొందగా వైసీపీ 11 స్థానాలకు మాత్రమే పరిమితమై ప్రతిపక్ష హోదాను కోల్పోయింది.




# ఇక పకడ్బందీగా రేషన్ పంపిణీ

## బియ్యంతో పాటు పప్పులు,ఉప్పులు

## పరిశీలన చేస్తున్న కూటమి ప్రభుత్వం

అమరావతి,జూన్18(షణ్ముఖవెలుగు): కందిపప్పును వైసీపీ ప్రభుత్వం నిలిపివేయడంతో సామాన్యులు ఏడాది నుంచి బహిరంగ మార్కెట్ల లో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. తమ ప్రభుత్వం పేదలు, లబ్దిదారులతో పాటు అన్ని వర్గాల వారికి సంక్షేమంతో పాటు అభివృద్ధిపై దృష్టి పెట్టనుందని చంద్రబాబు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ క్రమంలో

మిగతా 2లో..



తెలుగుదేశం నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదలకు ఇచ్చే రేషన్‌ను ఇక మరింత పకడ్బందీగా చేయాలని ఆలోచిస్తోంది. అధికారంలోకి వచ్చి రాగానే తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు కందిపప్పు, పంచదార ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. వైఎస్ జగన్ ప్రభుత్వం ఏడాది నుంచి కందిపప్పు పంపిణీని నిలిపివేసింది. ఈ విషయం తెలుసుకున్న చంద్రబాబు ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి కందిపప్పుతో పాటు పంచదార సరఫరా చేయాలని భావిస్తోంది.



## 22న వైసిపి విస్తృతస్థాయి సమావేశం

తాడేపల్లి వేదికగా పార్టీ ఓటమిపై పోస్ట్‌మార్టమ్

అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ

అమరావతి,జూన్18(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన వైసీపీ..తాజా పరిస్థితిపై పోస్టుమార్టం మొదలుపెట్టింది. తమదే అధికారమని, విశాఖలోనే ప్రమాణం అటంఊ జగన్ కుండబద్దలు కొట్టి చెప్పారు. లక్షల కోట్లు అప్పులు చేసి, ప్రజల ఖాతాల్లో వేసినా ప్రజలు నమ్మలేదు. ఈ క్రమంలో వరుస సమావేశాలతో తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో జగన్ బిజిబిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం అవుతున్నారు.

మిగతా 2లో..

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కడప పర్యటన రద్దు

అమరావతి,జూన్18(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తొలిసారి తన సొంత నియోజకవర్గంలో

మిగతా 2లో..

## గంజాయి నిర్మూలనకు వందరోజుల ప్రణాళిక

హోంమంత్రి అనిత ఆదేశాలతో విశాఖ పోలీసుల ప్రకటన

విశాఖపట్నం,జూన్18(షణ్ముఖవెలుగు): గంజాయి నిర్మూలనకు విశాఖ పోలీస్ అధికారులు వందరోజుల ప్రణాళిక సిద్ధం చేశారు. ఏపీ హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత ఆదేశాలతో, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఉత్తర్వుల తో విశాఖ జిల్లా పోలీసులు గంజాయి రవాణాపై అలెర్ట్ అయ్యారు. గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతామని విశాఖ వెస్ట్ జోన్ డీసీపీ మోకా సత్తిబాబు హెచ్చరించారు. విశాఖ డీసీపీ కార్యాలయంలో మోకా సత్తిబాబు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో..

## ఎపి ఎలాన్ మస్క్‌లాగా జగన్ తీరు

మొదటిపేజీ తరువాయి..

దేశాల్లో బ్యాలెట్ల ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్)లో పోస్టు చేశారు. జగన్ పెట్టిన పోస్టుపై తెదేపా నేతలు స్టాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. 2019 ఎన్నికల్లో గెలిచినప్పుడు జగన్ ఏం మాట్లాడారో గుర్తుచేసుకోవాలని సూచించారు. న్యాయం అందడమే కాదు.. అందజేసినట్లు కూడా కనిపించాలి. ప్రజాస్వామ్యం నిస్సందేహంగా బలంగా ఉన్నట్లు కనిపించాలి. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాల్లో బ్యాలెట్ల ద్వారానే ఎన్నికల పక్రియ జరుగుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఈవీఎంలు కాకుండా బ్యాలెట్లు వాడుతున్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తి నిలబెట్టేందుకు మనం కూడా అదే దిశగా పయనించాలని ఎక్స్ (ట్విటర్)లో జగన్ పేర్కొన్నారు. జగన్ ఇంకా షాక్ నుంచి తేరుకోలేదని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఏపీ ఎలాన్ మస్క్‌లా జగన్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గెలిస్తే తన గొప్ప.. ఓడితే ఈవీఎంల తప్పా? 2019 ఎన్నికల్లో గెలిచినప్పుడు జగన్ ఏం మాట్లాడారో గుర్తుచేసుకోవాలి. ఆత్మస్తుతి, పరనింద మాని ఇకనైనా ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలని సోమిరెడ్డి అన్నారు. మరో నేత బుద్దా వెంకన్న స్పందిస్తూ.. గత ఎన్నికల్లో వైకాపాకు 151 సీట్లు వచ్చినప్పుడు అది మీ విజయమా?.. మాకు 164 వస్తే ఈవీఎంల గురించి మాట్లాడతారా? పులివెందులలో రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలి. బ్యాలెట్ పేపర్ విధానంలో ఉప ఎన్నిక నిర్వహించాలని అందరం ఈసీని కోరదాం. జగన్‌కు మొన్న వచ్చిన మెజారిటీ అయినా వస్తుందో.. రాదో చూద్దాం. ఇకనైనా ఆయన చిలక జోస్యం ఆపాలని వ్యాఖ్యానించారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కడప పర్యటన రద్దు

మొదటిపేజీ తరువాయి..

పర్యటిస్తున్నట్లు ప్రకటన విడుదలైంది. తాజాగా జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటన రద్దైంది. ఈనెల 21, 22 నుంచి అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పర్యటన రద్దు చేసుకున్నన్నారు. మాజీ సీఎం జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల తేదీల్లో మార్పు జరిగింది. తొలుత జూన్ 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని భావించారు. అయితే తాజాగా జూన్ 21 నుంచి అసెంబ్లీ మీటింగ్స్ జరపాలని నిర్ణయం తీసుకున్నారు. జూన్ 21, 22 తేదీల్లో రెండురోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ రెండు రోజుల సమావేశాల్లో ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించేందుకు తొలుత ప్రొటెం స్పీకర్‌కు ఎంపిక చేయాల్సి ఉంటుంది. శాసనసభకు ఎక్కువసార్లు ఎన్నికైన, సుధీర్ఘ అనుభవం ఉన్న నేతను ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేస్తారు. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్‌గా టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యవహరించే అవకాశం ఉంది.

## గంజాయి నిర్మూలనకు వందరోజుల ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ఇక నుండి జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ పై తనిఖీలు నిర్వహించి, మాదక రహిత కేంద్రంగా విశాఖ జిల్లాను ఉంచుతామని ఉద్ఘాటించారు.



24 గంటలు పెందుర్తి సరిపిల్లి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. కళాశాలలో తనిఖీలు నిర్వహించి, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులకు మానసిక వైద్యులతో, తరగతులు నిర్వహిస్తామని అన్నారు. గతంలో కూరగాయల మాటన గంజాయి తరలింపును దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్‌ఫోర్ట్ వాహనాలపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు.గరంలో ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో 5 నుంచి 10 ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ డ్రగ్స్ మాఫియాను 100 రోజుల్లో గంజాయి వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. గంజాయి వినియోగంపై ఎవరైనా సమాచారం ఇస్తే, వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, పోలీసు శాఖ నుంచి వారికి పారితోషికం ఇస్తామని విశాఖ వెస్ట్ జోన్ డీసీపీ మోకా సత్తిబాబు పేర్కొన్నారు.

## ఏ తప్పు జరిగినా చర్యలు తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

న్యాయంగా వ్యవహరించాలి. ఏదైనా తప్పిదం జరిగితే.. తప్పు జరిగిందని అంగీకరించాలి. ఈ చర్యలు తీసుకోనున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుందని ఎన్టీఏకు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదని తెలిపింది. వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడైతే.. సమాజానికి ఎంత హానికరమో ఆలోచించాలని వ్యాఖ్యానించింది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. ఎన్టీఏ నుంచి సకాలంలో చర్యలు ఆశిస్తున్నామన్న ధర్మాసనం.. తదుపరి విచారణను జులై 8న చేపడతామని తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. నీట్-యూజీ (2024) పరీక్ష పవిత్రతకు విఘాతం కలిగిందని వ్యాఖ్యానించింది. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్‌టీఏపైనే ఉందని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ, ఇతరత్రా అక్రమాలు జరిగినందున ఈ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లకు సమాధానం ఇవ్వాలని కేంద్రం, ఎన్‌టీఏలను ఆదేశించింది. అయితే, ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ పక్రియను నిలిపివేసేందుకు మాత్రం నిరాకరించిన సంగతి తెలిసిందే.

## నీట్ ఆందోళనలపై ప్రధాని మౌనం

మొదటిపేజీ తరువాయి..

విధానాల రూపకల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాజపా? ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారు అయినా మోదీ ఏమీ పట్టనట్లుగా ఎప్పటిలాగే మౌనం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా పాలిత రాష్ట్రాలు పేపర్ లీక్‌కు కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న అంశాన్ని గుర్తు చేశారు. 2024 నీట్ పరీక్ష నిర్వహణలో ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యం వహించినా క్షుణ్ణంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది.

## 22న వైసిపి విస్తృతస్థాయి సమావేశం

మొదటిపేజీ తరువాయి..

22న వైసీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి కూడా క్యాంప్ ఆఫీస్ వేదిక కానుంది. ఈ కీలక సమావేశానికి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలతో పాటు, ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు అందర్నీ హైకమాండ్ ఆహ్వానించింది. వీరితో పాటు ఎంపీలు మినహా పార్లమెంట్‌కు పోటీచేసిన అభ్యర్థులను కూడా ఆహ్వానిస్తున్నట్లు కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ సమావేశంలో వైఎస్ జగన్ పరాజయానికి కారణాలను సమీక్షించనున్నారు.

ఎవరెవరు ఎటు అడుగులు వేస్తారనే విషయంపై పూర్తి స్పష్టత కూడా రానుంది. అయితే ఎవరున్నా, లేకున్నా.. జీరోతోనే వైసీపీ మొదలైందన్న విషయాన్ని వైసీపీ నేతలు కొందరు గుర్తు చేస్తూ, సోషల్ మీడియాలో చెప్పుకుంటున్న పరిస్థితి.

అసలే ప్రతిపక్ష హోదా లేదు.. ఇక ఉన్న ఎమ్మెల్యేల్లో ఎవరైనా జంప్ అయితే ఏంటి పరిస్థితి..? అనేదానిపై ఒకింత గందరగోళంగానే ఉందని తెలుస్తోంది. ఎంత మంది జగన్‌తో ఉన్నారనే దానిపై సమావేశాల తరవాత పూర్తి స్పష్టత వచ్చేయనుందన్న మాట. వాస్తవానికి ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు టీడీపీతో, ఒకరిద్దరు ఎంపీలు బీజేపీలోకి టచ్‌లోకి వెళ్లినట్లుగా వార్తలు గుప్పుమంటున్నాయి. రెండు మూడ్రోజులుగా మీడియాలో, సోషల్ మీడియాలో జంపింగ్‌లపై హడావుడి జరుగుతున్నప్పటికీ ఎక్కడా స్పందించిన దాఖలాల్లేవ్.. కనీసం ఖండించిన పరిస్థితులు కూడా లేవు. మరి మౌనానికి అర్థం అంగీకారమేనా లేదా అన్నది.. బుధవారంతో తేలిపోనుంది. ఇదంతా ఒక ఎత్తయితే తన హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణలకు రంగం సిద్ధం చేస్తోంది. తాడేపల్లి ప్యాలెస్‌కు ఫర్నీచర్ కొనుగోళ్లు మొదలు, రుషికొండలో భవనాల నిర్మాణం వరకు అన్నింటిపైనా విచారణ సాగేలా ఉంది. వీటిపై జగన్ సమాధానం సిద్ధం చేసుకో బోతున్నారు., మరోవైపు 24 నుంచి అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా జగన్ పార్టీ ఎమ్మెల్యేలతో చర్చించే అవకాశం ఉంది.

# ఇక పకడ్బందీగా రేషన్ పంపిణీ



మొదటిపేజీ తరువాయి..

రేషన్ షాపుల ద్వారా కందిపప్పు ఇవ్వడం లేదని ఆరోపణలు వచ్చాయి. మార్కెట్‌లో దరలు పెరిగినందను పేదలకు అందుబాటులో నిత్యావసరాలు తీసుకుని వచ్చే క్రమంలో మరిన్ని సరుకులు అందించే ఆలోచన చేస్తున్నారు. ఇందుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. సత్వరమే సరఫరా మొదలుపెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ అధికారులు కదిలారు. కందిపప్పును కొనుగోలు చేసి ఎంఎల్ఎస్ పాయింట్లకు తరలిస్తున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి బియ్యం, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్లు, పంచదారను రేషన్ షాపులకు సరఫరా చేయాల్సి ఉంది. జులై 1వ తేదీ నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు కందిపప్పు, పంచదారను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ లోకి వచ్చిన కందిపప్పు, చక్కెరతో పాటు అక్కడి సరుకుల నాణ్యతను అధికారులు పరిశీలిస్తున్నారు. పీ ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాదెండ్ల మనోహర్ రెండు రోజుల కిందట తెనాలిలో తనిఖీలు చేపట్టారు. అంగన్‌వాడీలకు ఇచ్చే కందిపప్పు, నూనెతో పాటు వైట్ రేషన్ కార్డుదారులకు ఇచ్చే పంచదారలో ఎక్కడ చూసిన తక్కువ తూకంతో సరుకులు పంపిణీ జరుగుతోందని గుర్తించారు. కందిపప్పు, నూనె అయితే 50 నుంచి 100 గ్రాములు తక్కువ ఉందని నిల్వ గోదాములను తనిఖీ చేసినప్పుడు వెల్లడైంది. అనంతరం మంగళగిరిలోనూ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలు చేయించారు.

అక్కడ సైతం నిర్దేశిత పరిమాణం కంటే తక్కువ తూకంతో పంపిణీ జరుగుతున్నట్లు తేలింది. ఈ క్రమంలో ఏపీ వ్యాప్తంగా కందిపప్పు, పంచదార, నూనె ప్యాకెట్ల పంపిణీ నిలిపేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించడం తెలిసిందే. ఈ అవకతవకలు జరగడానికి కారణాలపై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఈ నెల రేషన్ లో సరుకుల జాబితాను సిద్ధం చేయబోతున్నారు.

## హ్యాట్రిక్ విజయంతో మరోమారు ప్రధానిని చేశారు

మొదటిపేజీ తరువాయి..

60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్యాట్రిక్ సాధించలేదని చెప్పారు. ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మంగళవారంనాడు తొలిసారి పర్యటించారు. పీఎం-కిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20,000 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు, పేదలకు సంబంధించిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇటీవల ముగిసిన లోక్‌సభ



ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నారు, ప్రపంచం లోనే అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. భారత ప్రజాజ్వామ్యం పటిష్టత యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆసాధరణ తీర్పునిచ్చారని కొనియాడారు. ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేందుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు. సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, వ్యవసాయ ఎగుమతుల్లో ఎదురులేని స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్యాకేజీ ఫుడ్ గ్లోబల్ మార్కెట్‌లో ఇండియాను తిరుగులేని స్థాయికి తీసుకువెళ్లాలని, ప్రపంచంలో ప్రతి డైనింగ్ టేబుల్ వద్దకు మన భారతీయ ఫుడ్ ప్రొడక్ట్‌ను తీసుకువెళ్లాలన్నదే తన కల అని చెప్పారు. రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం-కిసాన్ సమ్మాన్‌నిధి' 17వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమ కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. నరేంద్ర మోదీ ఈనెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజు పీఎంవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన.. 'పీఎం కిసాన్' 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది.

### రుషికొండ విషయంలో కోర్టులకు తప్పుడు అఫిడవిట్

అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

అమరావతి,జూన్18(షణ్ముఖవెలుగు): రుషికొండ విషయంలో కోర్టులకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని పార్లమెంటు దృష్టికి తీసుకెళ్తనన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి బాధ్యులపై చర్యలు ఖచ్చితంగా ఉంటాయని స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. బయట నుంచి వచ్చిన రెడ్లు ఉత్తరాంధ్రలో దందాలు చేశారని భారీగా భూ దోపిడీ జరిగిందన్నారు. దోపిడీకి గురైన భూముల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉత్తరాంధ్రలో జరిగిన భూ దోపిడీకి అధికార్లు సహకరించడం బాధాకరమన్నారు.ఐపీఎస్, ఐఏఎస్ అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే ఒక అధికారి పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అద్దాల మేడలో ఉండి జగన్ కన్న కలలు చెదిరిపోయాయన్నారు. పేదలకు సెంటు భూమి జగన్ కు రుషికొండ ప్యాలే సా అని ప్రశ్నించారు. ఢిల్లీలో ఏపీ భవన్ అభివృద్ధి చేయలేదు కానీ జగన్ కోసం రుషికొండలో ఖరీదైన ప్యాలస్ అవసరమా అన్నారు. ఉత్తరాంధ్రలో బీజేపీ బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటి నుంచి దృష్టి పెట్టీ పనిచెయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విశాఖలో అద్భుతమైన శాశ్వత కార్యాలయం నిర్మిస్తామని తెలిపారు.ఇటీవల కూడా సీఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నుంచి వచ్చే వారిని తీసుకోవడానికి ఎన్డీఏ కూటమి డంపింగ్ యార్డ్ కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని నష్టపరిచి దాకోవడానికి, దాచుకోవడానికి వచ్చేవారిని కూటమిలో చేర్చుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై కూటమి కుటుంబ సభ్యులు అపోహాలు నమ్మొద్దని అన్నారు. ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రం ఎంతగానో నష్టపోయిందని చెప్పారు. ఐదేళ్లలో దందాలు చేసిన ఏ ఒక్కరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

### రెండ్రోజుల్లో అన్ని స్టాక్ పాయింట్లలో తనిఖీలు పూర్తిచేయాలి

సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి,జూన్18(షణ్ముఖవెలుగు): రెండ్రోజుల్లో అన్ని స్టాక్ పాయింట్లలో తనిఖీలు పూర్తి చేయాలని సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. సివిల్ సప్లయిస్ కార్యాలయంలో తూనికలు కొలతలు విభాగపు అధికారులతో సివిల్ సప్లయిస్ మంత్రి మనోహర్ నాదెండ్ల సమీక్షించారు. తూనికలు కొలతలు విభాగంలోని పెండింగ్స్, పౌరసరఫరాల అంశంలో ఇప్పటికి ఉన్న పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "లీగల్ మెట్రాలజీ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించాను. రెండు రోజుల క్రితం తెనాలిలో మండల స్థాయి స్టాక్ పాయింట్లో తనిఖీ చేశా. కందిపప్పు, పంచదార, పామాయిల్ తూకాల్లో తేడా కనిపించింది. ప్యాకెట్ల తూకంలో 50 నుంచి 80గ్రాములు తక్కువగా కనిపించింది. రాష్ట్రంలో 253 మండల లెవల్ స్టాక్ పాయింట్లలో తనిఖీలు చేసి రిపోర్టు ఇవ్వాలని అప్పుడే ఆదేశించా. ఇప్పటి వరకు 62 ఎంఎల్ఎస్ కేంద్రాల్లో తనిఖీలు పూర్తయ్యాయి. 24 చోట్ల అక్రమాలు తేలాయి. బాధ్యులపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తున్నాం. సరకులు సరఫరా చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించా." అని వ్యాఖ్యానించారు. అక్రమాలు చేసిన వారు, దీని వెనుక ఉన్న వారెవరినీ వదిలిపెట్టమని సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అక్రమార్కులు అందరిపైనా కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే సరుకుల్లో దోపిడీ చేయడాన్ని చాలా సీరియస్ గా తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా మార్పును కోరారు.. ఆ మేరకు మార్పు తప్పక ఉంటుందన్నారు. మేము నిజాయితీగా, చట్ట ప్రకారం వ్యవహరిస్తామని.. ఎవరైనా ప్రజల ఇబ్బంది పెట్టినా.. మోసం చేసినా సహించేదిలేదన్నారు.

## దారిపొడవునా పూలాభిషేకం

మొదటిపేజీ తరువాయి..

కూర్చోని సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. భేటీ కావడానికి వచ్చిన పవన్‌కు సీటులో నుంచి లేచి ఎదురెళ్లి మరీ.. ఆలింగనం చేసుకున్న సీఎం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా.. సీఎం చాంబర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక చిహ్నం చూపించిన పవన్.. 'మీరు ఆ గుర్తుకు హుందాతనం తెచ్చారు సార్' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు చంద్రబాబు స్పందిస్తూ 'ధన్యవాదాలు పవన్' అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత తొలిభేటీ కావడంతో ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రేపు బాధ్యతలు తీసుకోనున్న విషయంపై కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ భేటీలో పవన్‌తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు. సచివాలయంలోకి మునుపెన్నడూ రాని పవన్ కల్యాణ్.. కూటమి ప్రభుత్వం ఏర్పడటం, డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సచివాలయం వెళ్లే దారులు మొదలుకుని లోపలికి అడుగుపెట్టేంతవరకూ అడగడుగునా ఘన స్వాగతం పలికారు. పవన్‌కు అమరావతి రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. దారి పొడవునా పూలాభిషేకంతో ఆహ్వానించారు. మందడంలో చెక్కతో చేసిన నాగలిని పవన్‌కు కానుకగా రైతులు చేశారు. అనంతరం సచివాలయంకు వెళ్లిన పవన్‌కు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిప్యూటీ సీఎం.. సచివాలయంలో సెకండ్ బ్లాక్‌కు వెళ్లి తన చాంబర్‌ను పరిశీలించారు. తొలుత అధికారులను పరిచయం చేసుకున్న పవన్.. ఆ తర్వాత మంత్రులు నాదెండ్ల, కందుల దుర్గేష్‌తో భేటీ అయ్యారు.

అనంతరం ఈ ముగ్గురూ కలిసి సీఎం చంద్రబాబు చాంబర్‌కు వెళ్లి సమావేశమయ్యారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోసం విజయవాడలో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతోంది. మంగళవారం ఆయన పరిశీలించి అంగీకారం తెలిపారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన.. నేరుగా విజయవాడలోని జలవనరులశాఖ అతిథిగృహం వద్దకు వెళ్లారు. డిప్యూటీ సీఎంకు ఉన్నతాధికారులు స్వాగతం



పలికారు. ఆ తర్వాత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి ఆ భవనాన్ని పవన్ పరిశీలించారు. పైఅంతస్తులో నివాసం.. కింది అంతస్తులో కార్యాలయం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. పక్కనే సమావేశమందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేందుకు పవన్ అంగీకరించినట్లు సమాచారం. అధికారులకు ఆయన కొన్ని మార్పులు సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయానికి బయల్దేరి వెళ్లారు.

## జగనన్న పథకాల పేర్లు మార్పు

మొదటిపేజీ తరువాయి..

పేర్లతో అమలు చేయడం జరిగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాకతో 2014 నుంచి 2019 వరకూ ఉన్న కొన్ని పథకాల పేర్లు కంటిన్యూ చేసి మరికొన్నింటికీ మార్పులు, చేర్పులు చేసింది. సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా వీరాంజనేయులు స్వామి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు పేర్లు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మార్పులు.. చేర్పులు ఇలా.. ఉన్నాయి.

జగనన్న విద్యా, వసతి దీవెనల పథకాలకి పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌గా పేరు మార్పు చేశారు. జగనన్న విదేశీ విద్యా దీవెనను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధిగా పేరు మార్పు చేశారు. వైఎస్సార్ కళ్యాణ మస్తు పేరును చంద్రన్న పెళ్లి కానుకగా పునరుద్ధరించారు. వైఎస్సార్ విద్యోన్నతి పథకానికి ఎన్టీఆర్ విద్యోన్నతిగా పేరు మార్చారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రొత్సాహకానికి సివిల్ సర్వీసెస్ పరీక్షల ప్రొత్సాహకాలుగా పథకం అమలుగా చేశారు.

## చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి ఇక అన్నీ మంచిరోజులే

మొదటిపేజీ తరువాయి..

భువనేశ్వరి అన్నారు. వైసీపీ ప్రభత్వ హయాంలో జరిగిన అన్యాయాలను ప్రజలు నిర్భయంగా ప్రస్తావిస్తూ.. తాము పడిన క్షోభపై బయటకు వచ్చి గళం విప్పుతున్నారన్నారు. మహిళలు తమ రక్షణపై, తల్లులు తమ బిడ్డల భవిష్యత్ విషయంలో ధైర్యంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి ఇక అన్నీ మంచిరోజులే వస్తాయంటూ ఆమె ధీమా వ్యక్తం చేశారు. నిజం గెలవాలి పర్యటనలో తాను ప్రజలను దగ్గర నుంచి చూశానని, ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రజలు తామే గెలిచామన్న



సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆశలు మళ్లీ చిగురిస్తుండడం తనకు ఎంతగానో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. చంద్రబాబు పాలనలో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుందన్నారు. రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయంటూ ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు దీక్ష, పట్టుదలతో జీవనాడి పోలవరం సవాళ్లను, విధ్వంసాన్ని అధిగమించి ముందడుగు వేస్తుందని ఆమె చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికి మంచి చేయాలనే చంద్రబాబు సంకల్పం నేరవేరుతుందంటూ ఆమె ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని భువనేశ్వరి ఆకాంక్షించారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తల గురించి ఆమె మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చేందుకు టీడీపీ కార్యకర్తలు తీవ్రంగా కృషి చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. అయినా కూడా ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా ప్రాణాలను సైతం పణంగాపెట్టి పనిచేశారని, వారందరికీ కూడా గౌరవం దక్కుతుందని భువనేశ్వరి హామీ ఇచ్చారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఫొటోలను అందులో షేర్ చేస్తూ పై విధంగా పేర్కొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రాష్ట్రంలోని ఆలయాల పూర్వవైభవానికి కృషి

### దేవాలయ భూములు, ఆస్తుల పరిరక్షణకు చట్టప్రకారం చర్యలు
### అన్యాక్రాంతమైన భూముల వివరాలు సేకరిస్తాం
### దేవాదాయశాఖ ప్రక్షాళనతో హిందూధర్మ పరిరక్షణకు పెద్దపీట
### రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, జూన్ 18)**

రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి ఆలయాల పూర్వవైభవానికి కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరు సంతపేటలోని మంత్రి నివాసంలో ఆయన తనను కలిసిన విలేఖర్లతో మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక శతాబ్దాల చరిత్ర గల ఆలయాలు ఎన్నో ఉన్నాయని, వీటి అభివృద్ధి, పునర్నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు. ప్రధాన ఆలయాలను మరింత పటిష్టం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దేవాదాయశాఖలో ప్రక్షాళన చేపట్టి సమూల మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి చెప్పారు. అనేక ఆలయాలకు ఎన్నో వందల ఎకరాల్లో భూములు, ఆస్తులు (తరువాయి 4లో...)

# ఉన్నత అధికారి చొరవతో జగనన్న కాలానికి తాగునీరు విడుదల


### షణ్ముఖ వెలుగు కథనం పై స్పందించిన అధికారులు

**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జూన్ 17)**

"చింతలపాలెం గ్రామ జగనన్న కాలనీకి తాగునీటి కష్టాలు తీరేనా" అనే శీర్షిక పేరుతో మంగళవారం షణ్ముఖ వెలుగు దిన పత్రికలో కథనం ప్రచురితమైంది. ఆ కథనానికి మంగళవారం స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. హుటాహుటిన నీటి విడుదలకు చర్యలు చేపట్టారు. చింతలపాలెం జగనన్న కాలనీ ప్రజలకు తాగునీటి సమస్య నరక ప్రాయంగా ఉందని గ్రామ సామాజిక కార్యకర్త ఉన్నత అధికారుల దృష్టికి మీడియా దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన సంబంధిత శాఖ ఉన్నత అధికారి హరి రాంనాయక్ మానవతా దృష్టితో స్పందించి క్షేత్ర, పై స్థాయి అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఇప్పటి వరకు నిర్లక్ష్యంగా ఉండి పోయిన స్థానిక, క్షేత్రస్థాయి అధికారులు హుటాహుటిన చింతలపాలెం జగనన్న కాలనీ వద్దకు చేరుకుని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. జగనన్న కాలనీకి తాగునీటిని విడుదల చేసి కాలనీకి నీరు విడుదల చేసిన ఫోటో ఉన్నతాధికారులకు పంపడంతో ఊపిరి పీల్చుకున్నారు. ప్రజల సమస్యపై స్పందించి క్షేత్ర స్థాయి అధికారులను పరుగులు పెట్టించి నీటి విడుదలకు చర్యలు చేపట్టిన ఉన్నత అధికారి హరి రాం నాయక్, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రతినిధికి సామాజిక కార్యకర్త ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.








# మంత్రి డోలాను కలిసిన కలెక్టర్ దినేష్‌కుమార్

**(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 18)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని మంగళవారం సాయంత్రం టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెం గ్రామంలోని మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలను ఇరువురు చర్చించారు.





# రైల్వే లైను పనుల పరిశీలన

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 18)**

నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైను పనులను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. కనిగిరి రైల్వే స్టేషన్‌ను కలగట్లకు సమీపంలో నిర్మిస్తున్నారు. రైల్వే స్టేషన్ పనులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైల్వే లైనుతో పాటు స్టేషన్ నిర్మాణంలోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే ఉగ్ర అధికారులను ఆదేశించారు. త్వరితగతిన పనులు జరిగేలా చూడాలన్నారు. ఇటీవలే కలగట్ల రోడ్డు తారు రోడ్డుగా మారింది.



# ఎమ్మెల్యే కందులను ఘనంగా సత్కరించిన ఆర్యవైశ్యులు

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో
### భారీ కేక్ కటింగ్
### ఎమ్మెల్యే కందులకు స్వయంగా కేక్ తినిపించి ఆనందం పంచుకున్న ఆర్యవైశ్యులు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 18)**

రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి, మాజీ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని మంగళవారం ఘనంగా సత్కరించారు. పొదిలి పట్టణం నుంచి భారీగా ఆర్యవైశ్యులందరూ కలిసి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కట్ చేసి అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డికి గునుపూడి భాస్కర్ స్వయంగా కేక్ తినిపించి తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ పొదిలి పట్టణంలోని ఆర్యవైశ్యులు అందరూ కలిసికట్టుగా పని చేసి కందుల నారాయణరెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించారన్నారు. కందుల నారాయణరెడ్డి గెలుపులో భాగస్వాములైన ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు తన పై చూపిన ప్రేమాభిమానాలను తానెప్పటికీ మరువలేనని, వారికి జీవితాంతం తాను రుణపడి ఉంటానని భావోద్వేగంతో తెలిపారు. తొలుత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పూలమాలలు, శాలువాలతో (తరువాయి 4లో...)





# వైసీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు కుమార్తె అరెస్టు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 18)**

వైసీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు కుమార్తెను చెన్నై పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఫుట్ పాత్ పై నిద్రిస్తున్న సూర్య అనే యువకుడి పై కారు దూసుకెళ్ళడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సిసి టీవీ ఫుటేజ్ ఆధారంగా ఆ కారు డ్రైవ్ చేసింది వైసీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు కుమార్తెగా పోలీసులు నిర్ధారించారు. దీంతో ఆమెను అరెస్టు చేశారు.

4

# రాష్ట్రంలోని ఆలయాల పూర్వవైభవానికి కృషి




వున్నా ఆలయాలు అభివృద్ధికి నోచుకోకుండా ఉండిపోయాయని, ఇలాంటి ఆలయాలను గుర్తించి దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు చట్టప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. అనేక దేవాలయాల భూములు, ఆస్తులను ఇతరులు అన్యాక్రాంతం చేసి కబ్జాలకు పాల్పడి ఉన్నారని, వీటిని గుర్తించి అధికారులతో సమీక్షించి చట్టప్రకారం ముందుకెళ్తామన్నారు. భవిష్యత్‌లో ఆలయాలను అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక భావనను పెంపొందించి హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.

# రైల్వే లైను పనుల పరిశీలన

కొత్తూరు మాగుంట సర్కిల్ నుండి రైల్వే స్టేషన్‌కు రవాణా సౌకర్యాలు బాగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట సంబంధిత అధికారులతో పాటు టీడీపీ నాయకులు రాచమల్లు శ్రీనివాసరెడ్డి, బారా ఇమాం, జంషీర్ గౌడ్, తమ్మినేని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కందులను ఘనంగా సత్కరించిన ఆర్యవైశ్యులు



ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, విద్యుత్‌శాఖ జిల్లా ఎస్‌ఈ కెవిజి సత్యనారాయణ, ఆర్యవైశ్య సోదరులు గునుపూడి మధుసూదన్‌రావు, ఒగ్గు వెంకట రామయ్య, సామి రాజా, సోమిశెట్టి శ్రీదేవి, పైడిమర్రి కృష్ణ, సోమిశెట్టి చిరంజీవి, మట్టా రాజా, చెంచు నారాయణ, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని భాష, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, వెంకటేశ్వర్లు (సరైనోడు), మహమ్మద్, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.













# మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన ప్రకాశం బీజేపీ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)**



విజయవాడలో ఎక్సైజ్ అండ్ మైన్స్ అండ్ జియాలజీ మంత్రి కొల్లు రవీంద్రని ప్రకాశం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, మండల అధ్యక్షుడు దుంప కోటిరెడ్డి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# తమ్మడపల్లిలో టీడీపీ విజయోత్సవ ర్యాలీ



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 18)**

మండలంలోని తంగిరాలపల్లి, తమ్మడపల్లి గ్రామంలో టీడీపీ విజయోత్సవ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. రాష్ట్రంలో టిడిపి అత్యధిక మెజార్టీ సాధించి నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు విజయోత్సవ సంబరాలు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలు చేసుకొన్నారు. డప్పు వాయిద్యాలు, డీజే డ్యాన్సులు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని రామారావు, చంద్రబాబు ఫోటోలకు పూలమాల వేసి నివాళులర్పించి, క్షీరాభిషేకం చేశారు. టిడిపి నాయకులు, తంగిరాల రామిరెడ్డి తోకల ఎల్లయ్య, నక్క శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో అరాచకాలు, అణచివేతలు తప్ప అభివృద్ధి లేదన్నారు. ఎన్డీఏ విజయం నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రకటించారు. రాబోయే ఐదేళ్లలో వాగ్దానం చేసినట్లుగా కొత్త ప్రభుత్వం 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తుందని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేస్తే మళ్లీ చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగారన్న విశ్వాసంతో పూర్తి మెజార్టీ కట్టబెట్టారని అన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అవినీతి, అరాచక, దౌర్జన్యాల వైసిపిని చిత్తు చిత్తుగా ఓడించడం ప్రజా విజయమని అభివర్ణించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనంను కలిసిన ప్రముఖులు

## మంత్రికి అభినందనలు తెలిపిన ఒంగోలు ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 18)**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని పలువురు ప్రముఖులు కలిసి అభినందనలు తెలిపారు. మంగళవారం ఉదయం సంతపేటలోని మంత్రి నివాసానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల నేతలు మంత్రిని కలిసి పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు,మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా అర్చక సమాఖ్య సభ్యులు మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు ప్రసాదాచార్యులు, కార్యదర్శి శేషాచార్యులు, ఉప కార్యదర్శి గుడ్లూరు ఫణి కుమార్ శర్మ, సభ్యులు శ్రీశైలం శ్రీధర్, తదితరులు ఉన్నారు.

# 15 వార్డులో నారావారి సెంటర్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 18)**

నెల్లూరు సిటీ లోని 15వ వార్డులో నారావారి సెంటర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటి పేరు మీద ఒక సెంటర్ ఏర్పాటు చేశారు. ఆ నారావారి సెంటర్ రూపు రేఖలు మారిపోయింది. పదిమంది వచ్చే పెద్ద మనుషులు కూర్చునేదానికి సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయడం జరిగింది. సెంటర్లో ఒక 15 మంది కూర్చునే విధంగా సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందని నారా లోకేష్ సేవా సమితి స్టేట్ ఫౌండర్ కంచి మల్లికార్జునరెడ్డి తెలిపారు.


# అన్ని యుగాల దేవుడు శ్రీ వేంకటేశ్వరుడు నేత్రపర్వంగా శ్రీగిరి బ్రహ్మోత్సవాలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)**

కలియుగ ప్రత్యక్ష దైవంగా ప్రసిద్ధుడైన శ్రీ వేంకటేశ్వరుడు అన్ని యుగాల దేవుడని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు..తెలుగు విశ్వ విద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత...ఒంగోలు నెక్స్ట్ జన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్రుని రమేష్ కృష్ణ అన్నారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 28 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం ఏర్పాటైన కార్యక్రమంలో డాక్టర్ రమేష్ కృష్ణ శ్రీ వేంకటేశ్వర వైభవం అనే అంశంపై ప్రశంగించారు. అష్టాదశ పురాణాలతో పాటు పలు గ్రంధాలలోని భగవంతుని ఉనికి గురించి సాధికారక విశేషాలను రమేష్ కృష్ణ చక్కగా తెలియ చెప్పారు. వెంకటాద్రితో సమానమైన కొండగాని శ్రీ వేంకటేశ్వర స్వామి వారితో సమానమైన దైవం గానీ లేరని రమేష్ కృష్ణ స్పష్టం చేసారు. పాపాలను నశింప చేసి మోక్షాన్ని ప్రసాదించే దైవం శ్రీ వేంకటేశ్వరుడని రమేష్ కృష్ణ వెల్లడించారు. డాక్టర్ రామచంద్రుని రమేష్ కృష్ణను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్ ఘనంగా సత్కరించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో యాగశాల పూజలు, ప్రాకారోత్సవం, చూర్ణోత్సవం, విశేష స్నపన తిరుమంజనం, చక్రస్నానం, ధ్వజ అవరోహణ, పూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. హనుమంత వాహనం పై కొలువుదీరిన శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించి భక్త్యంజలులు సమర్పించారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఉదయం 9.30లకు శ్రీవారి కల్యాణం, సాయంత్రం తిరువీధి ఉత్సవం, స్వర్ణ సుబ్బారావు బృందంచే కోలాట ప్రదర్శన జరుగుతాయని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు తెలిపారు.



# గునుపూడి భాస్కర్‌కు పలువురు అభినందనలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 18)**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించారు. అలాగే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో విజయం సాధించేందుకు కృషి చేసిన వారిలో ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ చార్ దామ్ తీర్థయాత్ర ముగించుకుని పొదిలికి వచ్చిన సందర్భంగా గునుపూడి భాస్కర్‌ను వారి స్వగృహంలో పలువురు ఆర్యవైశ్య నాయకులు, అభిమానులు ప్రత్యేకంగా శాలువాలు కప్పి, బొకేలు అందించి అభినందించారు. అభినందించిన వారిలో ఆర్యవైశ్య మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, భూమా రాంబాబు, పైడిమర్రి కృష్ణ, అప్పల సత్యం, చెంచు నారాయణ, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, వెంకటేశ్వర్లు (సరైనోడు), మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ టీచర్ ఇంట్లో చోరి

## ఇంటి తాళం పగులగొట్టి రెండు సవర్ల బంగారు నగలు చోరీ

## పొదలకూరులోని శ్రీనివాసపురం వీధిలో ఘటన

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 18)**

ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి దుండగులు బంగారం నగదు దోచుకెల్లిన ఘటన పొదలకూరులో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని శ్రీనివాసపురం వీధిలో దొరబాబు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడి రెండు సవర్ల బంగారు నగలు దోచుకెళ్లారని అన్నారు. దొరబాబు తన కుటుంబ సభ్యులతో శుక్రవారం ఊటీకి వెళ్లి తిరిగి మంగళవారం ఇంటికి వచ్చి చూసుకునే సరికి ఇంటి తలుపు తాళం పగులగొట్టి ఉంది. చోరీ జరిగిందని గ్రహించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని విచారణ చేపట్టారు. రెండు సవర్లు బంగారు నగలు చోరీకి గురైందని గుర్తించారు. ఊరికి వెళ్లే ముందు బంగారు నగలను బంధువులకు ఇవ్వడంతో దొంగలకు పెద్దగా బంగారం దొరకలేదు. ఈ మేరకు పొదలకూరు సిఐ రాంబాబు, ఎస్ఐ రామకృష్ణాలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కారు పెద్ద పులిని ఢీ కొట్టిందనే వార్తలో నిజం లేదు

## కదిరి నాయుడు పల్లి ప్రమాద సంఘటనపై విచారణ ప్రారంభించాం

## జిల్లా ఫారెస్ట్ అధికారి ఆవుల చంద్రశేఖర్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 18)**

జిల్లాలోని ఆత్మకూరు రేంజ్ పరిధిలోని కదిరి నాయుడు పల్లి అటవీ ప్రాంతంలో సోమవారం జరిగిన ప్రమాద సంఘటనలో వాహనం పెద్ద పులిని ఢీ కొట్టిందనే వార్తలో నిజం లేదని జిల్లా ఫారెస్ట్ అధికారి ఆవుల చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ విషయమై మంగళవారం జిల్లా ఫారెస్ట్ అధికారి కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆత్మకూరు రేంజ్ పరిధిలోని కదిరి నాయుడు పల్లి అటవీ ప్రాంతంలో సోమవారం జరిగిన ప్రమాద సంఘటనకు సంబంధించి ప్రాథమిక విచారణ నిర్వహించామన్నారు. ప్రమాద సంఘటనలో దెబ్బతిన్న వాహనాన్ని శాస్త్రియంగా పరిశీలించగా, ఇనుప బంపర్ 13 సెంటిమీటర్లు లోపలికి పూర్తిగా వంగిపోయి ఉందన్నారు. అక్కడ ఎటువంటి రక్తపు మరకలు లేవని, అదేవిధంగా వన్య ప్రాణుల ఎముకల పట్టుత్వం వాహనాల ఇనుప బంపర్ బలం కన్నా తక్కువ కాబట్టి ఖచ్చితంగా పెద్ద పులి తదితర వన్య ప్రాణుల వలన వాహనానికి అంత పెద్ద ప్రమాదం జరిగే ఆస్కారం లేదన్నారు. అయితే ప్రమాదం జరిగిన అటవీ ప్రాంతం వన్యప్రాణులు విరివిగా సంచరించే ప్రాంతమని, సంఘటనకు కొద్ది దూరంలో వన్యప్రాణుల పాదముద్రలను గుర్తించామన్నారు. గతంలో జిల్లాలోని అటవీ ప్రాంతంలో పెద్ద పులి ఉన్నట్టుగా గుర్తించామని, ఆ పాదముద్రలు ప్రస్తుత ప్రమాద సంఘటన లో లభించిన పాదముద్రలు ఒకటి కావని పరిశీలనలో తేలిందన్నారు. ఆ ప్రదేశంలో దొరికిన మట్టితో కలసిన వెంట్రుకలను పరీక్షల కొరకు సి సి యం బి కు పంపిస్తున్నామన్నారు. ప్రమాద సంఘటన జరిగినప్పటినుండి కిలోమీటర్ పరిధిలో డ్రోన్ కెమెరాల సహాయంతో 4 ప్రత్యేక టీములతో కుంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామన్నారు. రాత్రి సమయంలో గాయపడిన వన్యప్రాణుల అరుపులు నమోదు కాలేదన్నారు.

ప్రమాద సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న మనుషులకు ఎటువంటి ప్రమాదం సంభవించలేదని, అదే సమయంలో వన్య ప్రాణులను సంరక్షించటం బాధ్యతగా తీసుకుని తమ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గాలింపు చర్యలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు.

# పోలూరు సుబ్బయ్యను కలిసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 18)**

ఆత్మీయ అనుబంధంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్, సిరి గార్డెన్లో పోలూరు సుబ్బయ్యని వారి నివాసంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని పోలూరు సుబ్బయ్య ఘనంగా సత్కరించారు.

# టీడీపీ నేతలు చేస్తున్న దాడులను ఖండిస్తున్నా మీడియా సమావేశంలో కుందురు

## కార్యకర్తలను కాపాడుకోవడానికి ఎలాంటి పోరాటానికైనా సిద్ధమే



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 18)**

టీడీపీ నేతలు చేస్తున్న దాడులను ఖండిస్తున్నానని గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి తెలిపారు. మంగళవారం గిద్దలూరు పట్టణంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తుముల అశోక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా, గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ నేతలు చేస్తున్న దాడులను ఖండిస్తు, దాడులకు నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు. వైసీపీకి సహకరించిన ప్రజలపై కూడా దాడులు చేస్తూ టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సర్వసాధారణమన్నారు. దాడులు చేయడం మంచి పరిణామం కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీ మాగుంట పర్యటన వివరాలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను ఎంపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ నెల 19వ తేదీ ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. 19న ఉదయం 10 గంటలకు ఒంగోలు ప్రకాశం భవనంలోని స్పందన సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమం, సచివాలయాలు, గ్రామ వాలంటీర్లు శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జిల్లా అధికారులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు.



# కోటంరెడ్డి బ్రదర్స్‌ను కలిసిన ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 18)
నెల్లూరులోని కోటంరెడ్డి కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వారి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలను ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులుగా 5వ సారి గెలుపొందిన సందర్భంగా మాగుంట శ్రీనివాసులురెడ్డికి కోటంరెడ్డి సోదరులు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.



# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## జడ్జి కె భరత్ చంద్ర

(షణ్ముక వెలుగు, కనిగిరి, జూన్ 18)
ఈ నెల 29న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేలా చూడాలని పోలీస్ వారిని ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే లోక్ అదాలత్‌లను నిర్వహించి కేసులను పరిష్కరిస్తున్నదని తెలిపారు. వాది, ప్రతివాదులు కాలయాపన చేయకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టు కేసుల పెండింగ్ సమస్యకు లోక్ అదాలత్ పరిష్కారమని అన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో ఎక్కువగా క్రిమినల్ కేసులేనని, వాటిలో రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించకోవాలన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని కేసులను పరిష్కరించుకోనే విధంగా పోలీస్ వారు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భారీగా నిల్వ వుంచిన తెల్లరాయి గుర్తింపు

### ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విజిలెన్స్ మైనింగ్ ఏడీ బాలాజీ నాయక్, సిబ్బంది







(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జూన్ 18)
మండలంలోని కొలపనాయుడు పల్లి గ్రామ సమీపంలో భారీగా నిల్వ చేసి ఉన్న తెల్ల రాయినీ మంగళవారం జిల్లా విజిలెన్స్ మైనింగ్ ఏడీ బాలాజీ నాయక్ సిబ్బంది ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనుమతి పొందిన పొలం అసైన్మెంట్ భూమిగా గుర్తించారు. ఎండీఎల్ అనుమతి పొందిన యాజమాని వై.సురత్నమ్మగా ఉందన్నారు. శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి మినీరల్స్ పేరుపై అనుమతి తీసుకున్నట్లు గుర్తించారు. అయితే ఇందుకు సంబంధించిన లీజుదారులు ప్రభుత్వ ఉద్యోగిగా కొరప నాయుడుపల్లి గ్రామంలో విధులు నిర్వహించడం గమనార్హమన్నారు. మొత్తం 1200 టన్నులు తెల్లరాయి ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఎదురుగా ఉన్న మరో తెల్లరాయి నిల్వలను గుర్తించి అక్కడ 350 టన్నుల తెల్లరాయి ఉందని నిర్ధారించారు. మొత్తం 1550 టన్నుల తెల్లరాయి నిల్వ ఉన్నట్లు జిల్లా మైనింగ్ అధికారులకు తెలియజేస్తామన్నారు. మైనింగ్ అధికారులు పర్మిషన్ లేకుండా నిల్వ ఉన్న రెండు చోట్ల తెల్ల రాయిని తరలించకూడదని గ్రామ వీఆర్ఓ, వీఆర్ఏ ను ఆదేశించారు. జిల్లా అధికారులు నివేదించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అంగన్‌వాడీల నుంచి డబ్బులు వసూలు

### రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ సభ్యుడంటూ సురేష్ తనిఖీలు
### ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి
### ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)
రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ సభ్యుడంటూ యన్.సురేష్‌ను అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేయడానికి అనుమతి ఇవ్వడంతోపాటు, అంగన్‌వాడీల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్న సంఘటనలపై విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)ప్రకాశం జిల్లా గౌరవాధ్యక్షులు యం రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, జిల్లా కోశాధికారి సుబ్బమ్మలు ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం ఐసిడిఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ సులోచనకి అంగన్‌వాడీ యూనియన్ ప్రతినిధి వర్గం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ సభ్యుడినంటూ అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేసి 2010నుంచి రికార్డులను చూపించమనే అధికారం సురేష్‌కు ఎవరిచ్చారన్నారు. అంగన్వాడీ సెక్టార్ సమావేశాల్లో సూపర్వైజర్స్, సిడిపిఓలు రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ యాక్ట్ తరుపున సురేష్ అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేస్తారని ఏ రికార్డులు అడిగితే ఆ రికార్డులు చూపించాలని చెప్పటం అతనికి ఇవ్వాలని సెంటర్‌కు 280 నుంచి 1000 రూపాయల వరకు వసూలు చేయటం దారుణమన్నారు. రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ సభ్యుడు సురేష్‌ని మహిళలు నడిపే అంగన్వాడీ సెంటర్లకు ఎలా అనుమతి ఇస్తారని, తనిఖీ పేరుతో డబ్బులు డిమాండ్ చేసి తీసుకునే అధికారం ఎవరిచ్చారో తేల్చాలన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలోను ఇలాంటి తనిఖీలు, డబ్బులు వసూలు లేవన్నారు. ప్రకాశం జిల్లాలోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే దర్శిలో 3,25,000 రూపాయలు అధికారులు వసూలు చేసి ఇచ్చారన్నారు. టంగుటూరులో సైతం డబ్బులు ఇవ్వాలంటూ ఒత్తిడి చేస్తున్నారన్నారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులలో అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్నారు. తనిఖీలు, డబ్బులు, వసూళ్లపై జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఐసిడిఎస్ జిల్లా పి.డి. తక్షణం జోక్యం చేసుకుని తనిఖీలు, డబ్బులు వసూలును ఆపాలన్నారు. ఇప్పటికే అంగన్‌వాడీలో నుంచి డబ్బులు వసూలు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని కలిసిన సింగరాయకొండ ఎక్సైజ్ సీఐ నరహరి

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 18)
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, సచివాలయాలు, వాలంటరీ శాఖల మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని మర్యాదపూర్వకంగా సింగరాయకొండ ఎక్సైజ్ సీఐ నరహరి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎక్సైజ్ సీఐ నరహరి, మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశంజిల్లా కొండపి నియోజకవర్గం తరపున వరుసగా మూడుసార్లు తెలుగుదేశంపార్టీ గెలుపు జెండా ఎగురవేసి విజయం సాధించి హ్యాట్రిక్ దిశగా కనివినీ ఎరుగని రీతిలో చరిత్ర సృష్టించి అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఆయన ఆదేశాల మేరకు మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడమే కాకుండా చంద్రబాబు హృదయంలో మంచి స్థానం పొందినందుకు సింగరాయకొండ ఎక్సైజ్ సీఐ నరహరి మంత్రి కి శుభాకాంక్షలు తెలిపారు.



# ఎమ్మెల్యే ఉగ్రకు బీజేపీ నాయకుల అభినందనలు





(షణ్ముక వెలుగు, కనిగిరి, జూన్ 18)
కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని నియోజకవర్గ బీజేపీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణం, ఆరు మండలాల సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, కో కన్వీనర్ శ్రీనివాస్, నరసింహులు, త్రిమూర్తులు, ఓలేటి రాధా కృష్ణమూర్తి, పువ్వాడ దామోదర్ , ముక్కు వెంకట్ రెడ్డి, సుబ్బారావు, సోమిశెట్టి శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, జాజం సుబ్బయ్య, సత్యం, వెంకటరమణ, నాగరాజు, బలరాం రెడ్డి, మస్తానయ్య, ఆదినారాయణ, మునగ మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి డోలాను కలిసిన టీడీపీ సీనియర్ నేత మండవ మురళీకృష్ణ, రాయపాటి జగదీష్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్, టిడిపి సీనియర్ నేత మండవ మురళీకృష్ణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రకాశం జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్ మొత్తాన్ని నూతన భవనాలను ఏర్పాటు చేసి విద్యార్థులందరికీ కూడా మంచి వసతి కల్పించాలని కోరారు. ప్రకాశం జిల్లా యూనివర్సిటీ త్రిబుల్ ఐటీ నిధులు ఏర్పాటు చేసి ప్రకాశం జిల్లా కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మండవ సుబ్బారావు, దుగ్గినేని వెంకటరావు పాల్గొన్నారు.

# ప్రజా కళా సైనికుడు కామ్రేడ్ గాండ్ల వెంకటరావు

### 11వ వర్ధంతి సభలో ప్రముఖ వక్తలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

ప్రజా కళాకారుడు,ప్రజా వైద్యుడు,పౌర హక్కులనేత, ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ గాండ్ల వెంకటరావు 11వ వర్ధంతి సభ మంగళవారం సిపిఐ ఆఫీసు హాల్లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పర జాలన్న అధ్యక్షతన జరిగింది. కళలు ప్రజల్ని చైతన్యం చేయడానికి ఆయుధాలుగా ఉపయోగించాలన్నారు. కళాకారులు ప్రజల కోసమే కళల్ని ప్రదర్శించాలని నమ్మి, ఆ ఆదర్శ బాటలోనే జీవితాంతం పనిచేసిన కామ్రేడ్ గాండ్ల వెంకటరావు నేటి కళాకారులకు స్ఫూర్తి కావాలన్నారు. ఓ వైపు ప్రపంచీకరణ పేరుతో సామ్రాజ్యవాద విష సంస్కృతి, ఇంకోవైపు బ్రాహ్మణీయ ఫాసిస్టు శక్తులు ప్రజా కళలను వ్యాపారమయం చేస్తూ, ప్రజా గళాలను అణిచివేస్తున్న సందర్భంలో ప్రజా కళాకారులు మరింత అంకితభావంతో పనిచేస్తూ మారుతున్న సామాజిక పరిస్థితులకు అను గుణంగా కళారూపాలను సృజన చేయాలన్నారు. అదే గాండ్ల వెంకట్రావుకు ఘనమైన నివాళి అని వర్ధంతి సభలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. కామ్రేడ్ వెంకట్రావు ప్రజా కళాకారుడు గానే కాకుండా, పౌరహక్కుల నేతగా ఎన్ని కష్టాలు నిర్బంధాలు ఎదురైన అణగారిన ప్రజలకు అండగా, ప్రజల కోసం పనిచేసే కార్యకర్తల హక్కుల కోసం నిలబడి ఆదర్శంగా నిలిచాడని కామ్రేడ్ గాన్ల వెంకట్రావు ఆశయాలను కళా రంగంలోనూ పౌరహక్కుల రంగంలోనూ ముందుకు తీసుకు పోవాలని నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న), ప్రజానాట్యమండలి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఈదర హరిబాబు, ( ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ) పాటిబండ్ల ఆనందరావు( ప్రముఖ నాటక రచయిత ), కోటి (ప్రజా కళామండలి రాష్ట్ర నాయకులు ) చుండూరి రంగారావు, (ఎస్ కే యం జిల్లా )నాయకులు, రాయపాటి ప్రసాద్‌రావు (ప్రముఖ వైద్యులు)చిట్టిపాటి వెంకటేశ్వర్లు( సిపిఐ( ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, గాండ్ల శ్రీనివాసరావు (అభ్యుదయ కళా సమితి )లు అన్నారు.. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్ , వక్తలు,,కళాకారులు గాండ్ల వెంకట్రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సభలో అరుణోదయ, ప్రజా కళామండలి కళాకారులు ప్రజల పాటలు పాడారు. సిపిఐ నగర కార్యదర్శి చౌదరి, ప్రకాశం జిల్లా రచయితల వేదిక అధ్యక్షులు పొన్నూరి వెంకట శ్రీనివాసులు ఈ సభలో పాల్గొన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా

### యర్రగొండపాలెంలోనే ఉంటా
### యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పని చేస్తా
### టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు









(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జూన్ 18)

మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి కోవర్టులు మన కార్యకర్తలకు రెచ్చగొట్టే విధానం అవలంభిస్తారని దానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి పనిచేస్తానని యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు హామీ ఇచ్చారు. మండల కేంద్రం పెద్ద దోర్నాలలో మండల స్థాయి కూటమి శ్రేణుల కార్యకర్తల సమావేశం లహరి ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు హాజరయ్యారు. అనంతరం దోర్నాల మండల పార్టీ కన్వీనర్ యేర్వ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఇటీవల ఎన్నికలలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో మన పార్టీ ఓటమి చెందడం అదేవిధంగా రాష్ట్రంలో భారీ మెజారిటీతో మన పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని, ప్రతి ఒక్క కార్యకర్త అధైర్య పడకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అదేవిధంగా కార్యకర్తల వెన్నంటే నియోజకవర్గంలోనే ఉంటూ అందరి అభివృద్ధికి కృషి చేస్తానని ఏరిక్షన్ బాబు తెలిపారు. ఎవరెవరో కొత్తవాళ్లు ఇప్పుడు కనిపిస్తున్నారని,వాళ్లందరికీ హెచ్చరిస్తున్నా, మా పాత కార్యకర్తలు నలిగిపోయి ఉన్నారని, వాళ్లకు ఎవరైనా అడ్డు వస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటానని, ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూరిస్తానని, ప్రతి కార్యకర్త తలేత్తుకు బతికేలా చేస్తానన్నారు. గ్రామాలలో కొన్ని చిన్న చిన్న పోస్టులు ఖాళీ అవుతున్నందున గ్రామాల్లో పార్టీ కోసం కృషి చేసిన సీనియర్ కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని, అదేవిధంగా మండల స్థాయి నాయకులు కూడా ఆ విధానంలో పనిచేసి నిజమైన కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన తెలిపారు. నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరిగే అవకాశం ఉన్న యెడల తాను స్వయంగా దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పార్టీపరంగా జరుగు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి,అంబటి వీరారెడ్డి,రావిక్రింది సుబ్బరత్నం,జనసేన మండల అధ్యక్షుడు కె. వెంకట మోహన మురళి,వల్లభనేని కాశయ్య,దేసు నాగేంద్రబాబు,కొప్పుల వెంకట సుబ్బారెడ్డి,బట్టు రమణారెడ్డి, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్,గుండారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,తంగిరాల చెన్నారెడ్డి,కళ్లే రవిచంద్ర,జనసేన నాయకులు కమ్మ పెద్ద వెంకటేశ్వర్లు(పెద్ద పండు), కమ్మ చిన్న వెంకటేశ్వర్లు(చిన్న పండు),గుర్రాల ప్రసాద్, యలకపాటి రాహుల్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీగా హాజరైనారు.

# వికలాంగుల పెన్షన్ 6000కు పెంచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదములు

### వికలాంగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు పసుమర్తి రాజేష్



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 18)

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రకటించిన మాదిరిగా దివ్యాంగుల పెన్షన్ 6000 కు పెంచినందుకుగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వికలాంగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు పసుమర్తి రాజేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వృద్ధులకు, వితంతువులకు 4000 పెంచారని గతంలో కూడా ఒకే విడతలో దివ్యాంగులకు పెన్షన్ పెంచిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకు దక్కిందన్నారు. పక్క రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే అత్యధిక పెన్షన్ నిరుపేదలకు అందనుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన రోజే పెన్షన్ ఫైల్ మీద సంతకం పెట్టడం పట్ల ఒక దివ్యాంగులే కాక వృద్ధులు, వితంతువులు, యావత్ సమాజం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిబద్ధతకు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దివ్యాంగులు అందరి తరఫున మరోసారి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వికలాంగుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు పసుమర్తి మంగళవారం సింగరాయకొండలో ఆయన పత్రిక ప్రకటన ద్వారా పసుమర్తి రాజేష్ వెలుగు ప్రతినిధికి తెలిపారు.

# ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని కలిసిన అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓ జీజే రావు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 18)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓ జీజే రావు, హెడ్ కార్పొరేట్ ఎఫైర్స్ గంటా వేణుగోపాలరావులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇసుక, గ్రావెల్ అక్రమాల పై చర్యలు తీసుకోండి

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 18)

సహజ వనరులను కొల్లగొట్టే గ్రావెల్ మాఫియా, శాండ్ మాఫియా ఆగడాలను అడ్డుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట, బుచ్చిరెడ్డిపాలెం మండలాలకు చెందిన తహసీల్దార్లతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇసుక రీచ్‌లకు సంబంధించి ప్రభుత్వం విధివిధానాలు రూపొందించే వరకు నియోజకవర్గ పరిధిలోని ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తరలింపు నిలిపివేయాలన్నారు. శాండ్ మాఫియా కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. అక్రమ మైనింగ్ మరియు అడ్డగోలు రియల్ ఎస్టేట్ అనుమతులపై అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అవకతవకలు, అవినీతి జరిగినట్టు తన దృష్టికి వస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో ఏ పార్టీ నేతలున్నా ఉపేక్షించవద్దని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు.

# మా విజయం కార్యకర్తలకు, ప్రజలకు అంకితం

### విపిఆర్













(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 18)

టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల సమష్టి కృషి ఫలితంగానే తాము ఎంపీ, ఎమ్మెల్యేలుగా గెలవగలిగామని వేమిరెడ్డి దంపతులు అన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో ప్రజా ప్రతినిధులైన తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. కనుపర్తిపాడు సమీపంలోని వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కోవూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో నెల్లూరు ఎంపీ శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల రాకతో విపిఆర్ కన్వెన్షన్ హాల్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. వేలాదిగా తరలివచ్చిన కేడర్.. జై విపిఆర్ అంటూ నినదించారు. శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం వేదికపైకి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు నాయకులు, కార్యకర్తలు అపూర్వస్వాగతం పలికారు. వేదికపై టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు రెడ్డి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, జనసేన కోవూరు ఇంచార్జ్ హరిరెడ్డి ఇతర ముఖ్య నాయకులు ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ప్రసంగించేందుకు మైక్ అందుకోగానే విపిఆర్ జిందాబాద్ అన్న నినాదాలతో విపిఆర్ కన్వెన్షన్ హాల్ ప్రతిధ్వనించింది. కార్యకర్తల ఉత్సాహంతో ఉద్వేగానికి లోనైన ఎంపీ వేమిరెడ్డి గారు తాను మీతోనే ఉంటానని స్పష్టం చేశారు. ఇంతగా అభిమానించి కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిని, ఎంపీగా తనను భారీ మెజారిటీతో గెలిపించిన వారి రుణం తప్పకుండా తీర్చుకుంటామన్నారు. అబద్ధాలు చెప్పడం తనకు రాదని, తనకు తెలిసిందల్లా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమేనన్నారు. ఎన్నికల సందర్భంగా తాను చేసిన వాగ్దానాలు ఎలా నెరవేర్చాలా అని నిరంతరం ఆలోచిస్తున్నట్టు తెలిపారు. నెల్లూరు జిల్లాకు కార్య దక్షత కలిగిన వ్యక్తులుకు చంద్రబాబు నాయుడు గారు మంత్రి పదవులు కట్టబెట్టడం నెల్లూరు జిల్లావాసులు చేసుకున్న అదృష్టంగా వేమిరెడ్డి గారు అభివర్ణించారు. అపార అనుభవమున్న జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఇఫ్కో కిసాన్ సెజ్కాం, కేంద్ర రక్షణ శాఖకు సంబంధించిన మిథాని ప్రాజెక్టులు సాధించి కోవూరు యువతకు ఉపాధి అవకాశాల కల్పిస్తామన్నారు. వయసులో చిన్నవారైనా పోలంరెడ్డి దినేష్ రెడ్డి పరిణతి చెందిన నాయకుడని, దినేష్ రెడ్డి తనకు బిడ్డ లాంటోడని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఒత్తిళ్ళు, అడ్డంకులు, అవాంతరాలు ఎదురైనా వెన్ను చూపి పారిపోకుండా తన వెన్నంటి ఉండి తనను అఖండ మెజారిటీతో గెలిపించిన ఎన్డీఏ కార్యకర్తలు, కోవూరు ప్రజానీకానికి తన విజయం అంకితం చేస్తున్నానన్నారు. విపిఆర్ ప్రోత్సాహం, కార్యకర్తల కృషి ఫలితంతోనే తాను ఎమ్మెల్యేగా మీ ముందు నిలుచున్నానని అన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మండే ఎండల్లో కార్యకర్తలు పడ్డ కష్టం తనకు తెలుసని, తన విజయం కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే సోదరులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సహకారం మాటల్లో చెప్పలేనన్నారు. అనంతరం టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు రెడ్డి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, జనసేన కోవూరు ఇంచార్జ్ హరిరెడ్డి తదితరులు మాట్లాడారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాకతో నెల్లూరు జిల్లాలో రాజకీయ సమీకరణలు మారిపోయాయని, వార్ వన్ సైడ్ అన్నట్టు గతమెన్నడూ లేనివిధంగా టిడిపి పదికి పది స్థానాలు సాధించిందని కొనియాడారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి పార్లమెంట్ సభ్యులుగా కేంద్రంలో ఉన్న పరిచయాలకు తోడు ఎన్డీఏ ప్రభుత్వంలో టిడిపి భాగస్వామిగా ఉన్నందున ఇటు కోవూరు నియోజకవర్గంతో పాటు నెల్లూరు జిల్లాలో శరవేగంగా పారిశ్రామిక అభివృద్ధి జరిగే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మహిళా ఎమ్మెల్యేగా గెలవడం ఒక ఎత్తైతే యాభై వేల పైచిలుకు భారీ మెజారిటీతో విజయం సాధించడం సరికొత్త రికార్డని నేతలు ప్రశంసలతో ముంచెత్తారు.

# మగువల నగల బాక్స్‌లో కచ్చితంగా ఉండాల్సిన 4 ముత్యాల నగలు ఇవే..!

ఆడవాళ్లకు.. చీరలు, నగలపై ఉన్న ఇష్టాన్ని ప్రత్యేకంగా చెప్పనవరసరం లేదు. ట్రెండ్‌కు తగ్గట్టు, సందర్భానికి తగ్గట్టు.. చీరలు, నగలు ధరించి అందంగా మెరిసిపోవాలని కోరుకుంటారు మగువలు. కాలంతో పాటు ఫ్యాషన్లు మారడం సహజం. కానీ, ఎన్నేళ్లు గడిచినా వన్నె తరగని ట్రెండ్ ముత్యాలదే. తెల్లగా మెరిసిపోతూ.. మగువులకు మరింత అందాన్ని తీసుకొస్తాయి. ముత్యాల నగలు.. అటు ట్రెండీగా, సాంప్రదాయంగా ఆకట్టుకుంటాయి. చీర మీదైనా, లెహంగా, డ్రెసెస్ మీద కుడా చక్కగా నప్పుతాయి. అదే సమయంలో ముత్యాల నగలు ధరించిన వారి.. దర్పాన్ని కూడా పెంచుతాయి. ప్రతి అమ్మాయి, మహిళ.. జ్యూలరీ బాక్స్‌లో

**ముత్యం లాకెట్..**

మీ సొగసైన మెడలో.. పెర్ల్ లాకెట్ ధరిస్తే.. మీ లుక్ ఇంకా ఎలివేట్ అవుతుంది. మీరు ఎలాంటి డ్రెస్ వేసుకున్నా.. ముత్యం లాకెట్ సూట్ అవుతుంది. అయితే ముత్యాలా చాలా సున్నితంగా ఉంటాయి. మీరు మేకప్, డ్రెస్సింగ్ పూర్తయ్యాక చివరగా మెడలో పెర్ల్ లాకెట్ ధరించాలి. . వీటిని వేసుకున్నాక మేకప్, హెయిర్‌స్ప్రే జోలికి వెళ్లకూడదు. వాటిలోని కెమికల్స్.. ముత్యాల నాణ్యతను, మెరుపును తగ్గిస్తాయి. ధరించిన ప్రతిసారీ రాత్రి నిద్రపోయేముందు వీటిని తీసి భద్రపరిచేయాలి.

**ముత్యాల బ్రాస్‌లెట్..**





ముత్యాల బ్రాస్‌లెట్స్.. ఇవి ఎప్పుడూ ఓల్డ్ ఫ్యాషన్ కావు. ఇవి ట్రెండీగా, క్లాసీగా కనిపిస్తాయి. మీ క్లాస్‌ను కూడా పెంచుతాయి. ముత్యాల బ్రాస్‌లెట్ పెట్టుకున్న వెంటనే.. మీరు ధరించిన డ్రెస్ లుక్ కూడా ఎలివేట్ అవుతుంది. ముత్యాల బ్రాస్‌లెట్.. ఎథ్నిక్, ఆఫీస్ ఫిట్‌లతోనూ క్లాసిక్, చిక్‌గా కనిపిస్తాయి. మీరు ఏ డ్రెస్‌పైనా.. ముత్యాల బ్రాస్‌లెట్ ధరించవచ్చు.

**ముత్యాల చెవిరింగులు..**

మీ నగల బాక్స్‌లో.. ముత్యాల చెవిరింగులు కచ్చితంగా ఉండాలి. పెర్ల్ డ్రాప్స్, స్టడ్‌లు, హూప్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. పెర్స్ ఇయర్ రింగ్స్.. ఎలాంటి వారికైనా ప్రత్యేకమైన వైబ్‌ని తీసుకొస్తాయి. మీరు డైలీ వేర్ కలెక్షన్‌లోనూ పెర్ల్ ఇయర్‌రింగ్స్ పెట్టుకోవచ్చు. ట్రెండీ దుస్తులకు, సాంప్రదాయ వస్త్రాలకు.. సరిగ్గా సరిపోతాయి.





**ముత్యపు ఉగరం..** శ్వేతవర్ణంలో మెరిసిపోతూ.. ఉండే ముత్యాన్ని పొదిగే ఉంగరం.. స్వచ్ఛత, సమగ్రత, దాతృత్వాన్ని సూచిస్తుంది. పెర్ల్ రింగ్స్ ట్రెండీ లుక్‌ను తీసుకురావడంతోపాటు.. పాతకాలపు స్టేట్‌మెంట్ దుస్తులతోనూ బాగా నప్పుతాయి. స్కార్ఫ్‌లు, హై-నెక్ షీర్ టాప్‌లు, సున్నితమైన బ్యాగ్‌తో ఉత్తమంగా ఉంటాయి. ముత్యాలు.. డార్క్ షేడ్ దుస్తులతో ఉత్తమంగా కనిపిస్తాయి. ఆఫీస్, డేట్ నైట్‌లకు స్టైలిష్ ఫిట్‌గా కనిపిస్తాయి.

# రాత్రి పడుకునే ముందు పాదాలు కడుక్కుని పడుకోండి.. జరిగే మిరాకిల్స్ చూడండి!!

ప్రతిరోజు నిద్రకు ఉపక్రమించే ముందు హాయిగా నిద్ర పోవాలంటే, ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని చిన్న చిన్న చిట్కాలను పాటించాలని చెబుతున్నారు కొందరు ఆరోగ్య నిపుణులు. ప్రతిరోజు రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు మన శరీర భాగాలైన పాదాల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని చెబుతున్నారు.



**రాత్రి పడుకునే ముందు పాదాల శుభ్రత**

రోజంతా కష్టపడి పనిచేసే రాత్రి ప్రశాంతంగా హాయిగా నిద్ర పోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అయితే పడుకునే ముందు పాదాల విషయంలో చేసే ఒక చిన్న పని మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, మీకు ప్రశాంతమైన నిద్రను ఇస్తుందని చెబుతున్నారు.

పడుకునే ముందు ప్రతిరోజు పాదాలను శుభ్రం చేసుకోవడం వల్ల, నీళ్లతో కడగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు.

**గోరువెచ్చని నీటితో పాదాలను కడిగితే రిలీఫ్**

రోజంతా నిలబడి ఉన్నప్పుడు లేదా నడుస్తున్నప్పుడు శరీరం యొక్క మొత్తం బరువు మన పాదాల మీదనే పడుతుంది. దీని కారణంగా పాదాలలో రాత్రి అయ్యేసరికి విపరీతమైన దృఢత్వం, నొప్పి వస్తాయి. అయితే రాత్రి పడుకునే ముందు పాదాలను కాస్త గోరువెచ్చని నీళ్లతో కడిగితే పూలు కండరాల నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు.

**ఆందోళన నుండి కూడా శరీరం రిలాక్స్**

ప్రతిరోజు రాత్రి పడుకునే ముందు పాదాలను కొద్దిసేపు నీళ్లలో పెట్టి కడుక్కోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉంటుందని, ఇలా చేయడం వల్ల మెదడుకు విశ్రాంతి లభించి మంచి నిద్ర వస్తుందని చెబుతున్నారు. అంతేకాదు ఒక టబ్లో నీళ్లలో ఎప్సమ్ సాల్ట్ ను వేసి కొద్దిసేపు పాదాలను టబ్ లో పెట్టి చూడడం వల్ల శరీరం రిలాక్స్ గా ఉంటుందని ఆందోళన నుంచి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు.

**పాదాలను చల్లని నీటితో కానీ, గోరువెచ్చని నీటితో కానీ కడుక్కోవాలి**

రోజంతా బూట్లు వేసుకుని ఇంటికి వచ్చిన తర్వాత చాలామంది పాదాలు వాసన వస్తాయని ఈ సమస్య నుండి ఉపశమనం పొందడానికి కూడా పాదాలను శుభ్రంగా కడుక్కోవాలి అని చెబుతున్నారు. అంతేకాదు చల్లని నీళ్లతో కానీ, గోరువెచ్చని నీళ్లతో కానీ పాదాలను కడుక్కోవటం మంచిదని చెబుతున్నారు.

**పాదాలను ఒక టబ్ లో 15 నిముషాలు ఉంచితే రిలీఫ్**

ఒక బకెట్లో కానీ టబ్ లో కానీ కాళ్ళను పెట్టి అందులో 15 నిమిషాల పాటు పాదాలను ఉంచి, ఆ తరువాత పాదాలను తీసివేసి ఒక పొడి గుడ్డతో శుభ్రంగా తుడిచి పాదాల రక్షణ చేపట్టాలని, అప్పుడు అనేక అనారోగ్య సమస్యల నుంచి రిలీఫ్ పొందుతారని చెబుతున్నారు.

# మహిళలకు చిరాకు కలిగిస్తున్న పొట్ట సమస్య.. మూడునెలలు ఇలా చేస్తే మాయం!!



ఇప్పుడు ఆడ మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ఊబకాయం. పొట్ట చుట్టూ కొవ్వు చేరి బాన కడుపుతో బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్న వారు బోలెడు మంది ఉన్నారు. ముఖ్యంగా మహిళల్లో కూడా ఈ పొట్ట సమస్య ఎక్కువగా ఉంటుంది.

**మహిళల్లో పొట్ట సమస్య**

శారీరక శ్రమ లేకపోవడం, ఆఫీసుల్లోనూ, ప్రయాణాలలోనూ గంటల తరబడి కూర్చొని ప్రయాణం చేయడం సరిగ్గా నిద్రపోకపోవడం, అనవసరపు టెన్షన్లు, ఆహారంలో ఎక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్లు తీసుకోవడం వల్ల ఈ పొట్ట సమస్యను మహిళలు ఎదుర్కొంటున్నారు. మహిళల్లో ఈ పొట్ట తగ్గాలంటే ఏం చేయాలి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.

**పొట్ట తగ్గాలంటే మహిళలు చెయ్యాల్సింది ఇదే**

మహిళల్లో పొట్ట తగ్గాలంటే ముందు లైఫ్ స్టైల్ చేంజ్ చేసుకోవాలి. ప్రతిరోజు కనీసం ఒక అరగంట పాటు అయినా శారీరక శ్రమ ఉండాలి. ప్రతిరోజు వ్యాయామం చేయడానికి సమయం కేటాయించుకోగలగాలి. కచ్చితంగా ప్రతిరోజు 8 గంటల పాటు నిద్రపోవాలి. వారంలో మూడు రోజులపాటు ఏరోబిక్ ఎక్సర్సైజులు, మిగతా రెండు రోజులు బరువులు ఎత్తే, శక్తినిచ్చే శారీరక వ్యాయామాలు చేయాలి.

**ఆహారంలో ఇవి తినకండి.. పొట్ట పెరుగుతుంది**

శారీరక వ్యాయామంతో పొట్ట చుట్టూ పేర్కొన్న కొవ్వు చాలా వరకు తగ్గుతుంది. ప్రతిరోజు సమయానుకూలంగా నిద్రపోతే శరీరంలోని మెటబాలిజం పెరుగుతుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఆహారం విషయానికి వస్తే స్వీట్లు, కేకులు, చక్కెర, బెల్లంతో తయారు చేసిన పదార్థాలు తీసుకోకూడదు. పిండి పదార్థాలు ఎక్కువగా ఉండే పాలిష్ చేసిన బియ్యం, అటుకులు వంటి వాటిని ఆహారంలో తీసుకోవడం తగ్గించాలి.

**ఆహారంలో ఇవి ఉండేలా చూసుకోవాలి.. పొట్ట తగ్గుతుంది**

తీసుకునే ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. అన్నం తక్కువ క్వాంటిటీలో తినాలి. దాని బదులు పప్పులు, తృణధాన్యాలు, సలాడ్లు ఎక్కువగా తీసుకోవాలి. ఆహారం తీసుకోవడానికి ఒక పూట తృణధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని మరొక పూట పప్పు దినుసులతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పొట్ట బాగా తగ్గుతుంది.

**మూడు నెలలు చేస్తే బెస్ట్ రిజల్ట్స్**

మూడు నెలల పాటు ఈ విధానాన్ని పాటిస్తే మీ లైఫ్ స్టైల్ ను ఈ విధంగా చేంజ్ చేసుకుంటే పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గడం మాత్రమే కాకుండా మీ ఆరోగ్యం కూడా బాగా ఉంటుంది శరీరకంగా మీ ఉత్సాహం పెరుగుతుంది.

# బొప్పాయి తింటే ఏమౌతుందో తెలుసా..?

బొప్పాయిలో సమృద్ధిగా లభించే విటమిన్ సి దంతాల, చిగుళ్ళ ఆరోగ్యానికి, రక్తవృద్ధికి, రోగనిరోధక శక్తికి తోడ్పడుతుంది. విటమిన్ బి నోటి పూత, తెల్లమచ్చలు, పెదాల పగుళ్లు రాకుండా కాపాడుతుంది. కెరోటిన్, ఎ, బి, సి, ఇ విటమిన్‌లు, ఖనిజాలు, ఫ్లేవొనాయిడ్‌లు, ఫొలేట్‌లు, పాంతోనిక్ ఆమ్లాలు, పీచు వంటి పోషకాలు బొప్పాయి పండులో పుష్కలంగా ఉంటాయి.



**కొన్ని ముఖ్యమైన లాభాలు:**

జీర్ణక్రియ మెరుగుపడుతుంది: బొప్పాయిలో పాపెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది మాంసం మరియు ఇతర ప్రోటీన్లను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించడానికి మరియు క్రమబద్ధమైన ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి కూడా ఇది సహాయపడుతుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: బొప్పాయి విటమిన్ సి మరియు విటమిన్ ఎ యొక్క గొప్ప మూలం, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో మరియు జలుబు మరియు ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా రక్షించడంలో సహాయపడతాయి.

గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: బొప్పాయిలో లైకోపీన్ మరియు విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

క్యాన్సర్‌ను నివారిస్తుంది: బొప్పాయిలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి, ఇది క్యాన్సర్‌కు దారితీస్తుంది.

కళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: బొప్పాయిలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది, ఇది దృష్టిని మెరుగుపరచడానికి మరియు వయస్సు-సంబంధిత మాక్యులర్ డిజెనరేషన్ వంటి కంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

చర్మానికి మంచిది: బొప్పాయిలో విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మంచివి, ముడతలు మరియు ఫైన్ లైన్ల రూపాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇది మొటిమలను తగ్గించడంలో మరియు గాయాలను నయం చేయడంలో కూడా సహాయపడుతుంది.

జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: బొప్పాయిలో విటమిన్ ఎ మరియు విటమిన్ సి జుట్టు ఆరోగ్యానికి మంచివి, జుట్టు బలంగా మరియు మెరిసేలా చేస్తాయి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com